



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
99493 60937,
9100900931



ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 14 ఎడిటర్ : పాలగోని రాజేష్ బుధవారం 05 -02-2025 పేజీలు : 8 వెల : 4-00


## తెలంగాణ సచివాలయానికి బెదిరింపు కాల్స్.



2లో

## కులగణనకు కేబినేట్ ఆమోదం

- అన్ని రాష్ట్రాల్లో ఈ డిమాండ్ వస్తుందని వెల్లడి
- ఫిరాయింపుదారులకు నోటీసులు రొటీన్ ప్రాసెస్
- కేటినేట్ భేటీలో సిఎం రేవంత్ రెడ్డి కామెంట్స్



వివరాలు 2లో

## ఇది ప్రజాస్వామ్య ఓటమి

టీటీడీ డిప్యూటీ మేయర్ ఎన్నికపై రోజా ఎమ్మెల్యే మండిపాటు



వివరాలు 2లో

# ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన



- వర్గీకరణ అమలుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడి
- కమిషన్ నివేదిక మేరకు రిజర్వేషన్ల అమలు
- తనజీవితంలో చరిత్రలో నిలిచిపోయే రోజు
- అసెంబ్లీలో ప్రకటన చేసిన సిఎం రేవంత్ రెడ్డి

మిగతా 2లో

హైదరాబాద్,ఫిబ్రవరి4 **సూర్యటుడే న్యూస్**

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కోర్టు తీర్పు అమలు కోసం ఏకసభ్య కమిషన్ వేశామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. వర్గీకరణ చేయాలని ఏకసభ్య కమిషన్ సిఫారసు చేసింది. కమిషన్ పలు జిల్లాల్లో పర్యటించి సమగ్ర నివేదిక రూపొందించింది. నేరుగా ప్రజలను కలుసుకుని విజ్ఞప్తులు సేకరించింది. మరికొందరు కమిషన్‌కు ఆన్‌లైన్ ద్వారా విజ్ఞప్తులు అందించారు.



## కులగణన సర్వేపై సభలో వాడీవేడి చర్చ

- బిసిలకు పథకాల్లో లబ్ది చేకూర్చాలన్నదే లక్ష్యం
- పార్టీ పరంగా స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం
- విపక్ష పార్టీలు ఇందుకు సిద్దంగా ఉన్నాయా చెప్పాలి
- దేశంలోనే తొలిసారిగా కులగణన సర్వే చేపట్టాం
- నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన సిఎం రేవంత్ రెడ్డి
- కులగణన సర్వేపై రాజకీయాలు చేయొద్దన్న మంత్రి పొన్నం

మిగతా 2లో

## బంగారం ధరలకు రెక్కలు

### ట్రంపం నిర్ణయాలతో అంతర్జాతీయ ప్రభావం

మెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు, బంగారం ధరలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. కెనడా, మెక్సికో, చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లు ప్రకటించిన ట్రంప్ .. తదుపరి మెక్సికోకు మాత్రం విరామం కల్పించారు.



2లో

# టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమం

- తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ప్రారంభం.
- కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై
- వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం సర్వే
- తెలంగాణలో 1.12 కోట్ల కుటుంబాల సర్వే
- సంక్షేమ విధానాల తయారీకి కులసర్వే




# వికసిత భారత్ తమ దృడసంకల్పం

రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి మోడీ సమాధానం



- ఆ లక్ష్యం దిశగా పయనిస్తున్నాం
- రాష్ట్రపతి ప్రసంగంలో ఇదే స్పష్టం చేశాం
- రాబోయే 25 ఏళ్ల కాలానికి ప్రజల్లో విశ్వాసం పాదుకొల్పాం
- తప్పడు హామీలతో ప్రజలను మోసం చేయడం లేదు
- కొందరు సెల్ఫీలు దిగుతూ..అద్దాల మేడల్లో ఉంటారు
- ప్రతి రూపాయి గ్రామానికి చేరుకునేలా చూస్తున్నాం

మిగతా 2లో

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
బుధవారం 05
ఫిబ్రవరి 2025

# టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమం

హైదరాబాద్,ఫిబ్రవరి4 తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ప్రారంభమైంది. కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై చర్చ మొదలైంది. సామాజిక, ఆర్థిక సర్వే నివేదికలు ఉభయసభల ముందుకు తీసుకొచ్చింది ప్రభుత్వం. తెలంగాణ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగణన రిపోర్ట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, కులసర్వే నివేదిక సమగ్ర ఇంటింటి కులసర్వే నిర్వహించాలని 2024 ఫిబ్రవరిలో ప్రభుత్వ నిర్ణయం తీసుకుందన్నారు. బీసీ లెక్కలు తేల్చి వారికి అవకాశాలు కల్పిస్తామని రాహుల్ గాంధీ పాదయాత్రలో హామీ ఇచ్చారని.. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం మేము కుల గణన చేపట్టామన్నారు. మంత్రి ఉత్తమ్ నేతృత్వంలో కమిటీ వేసి ప్రక్రియను ముందుకు తీసుకువెళ్ళామని తెలిపారు. కర్నాటక, బిహార్ సహా వివిధ సర్వేలను అధ్యయనం చేశామని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం సర్వే చేపట్టామని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా ఈ సర్వేను నిర్వహించామన్నారు. సర్వేల తయారీలో వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయాలు తీసుకున్నామని.. 75 అంశాల ప్రాతిపదికగా సర్వేను నిర్వహించామని చెప్పారు. నవంబర్ 9 నుంచి 50 రోజుల పాటు సర్వే నిర్వహణ జరిగిందని తెలిపారు. తెలంగాణలో 1.12 కోట్ల కుటుంబాల సర్వే జరిగిందని వెల్లడించారు. పట్టణాల్లో 45.15 లక్షల కుటుంబాల్లో సర్వే జరుగగా.. గ్రామాల్లో 66.39 లక్షల కుటుంబాల్లో సర్వే జరిగిందన్నారు. కులసర్వే డేటాను సంక్షేమ విధానాల తయారీకి వాడుతామని సీఎం తెలిపారు.
పకడ్బంధీగా కులగణన నిర్వహించామని.. ఇందు కోసం రూ.161 కోట్లు ఖర్చు చేసి సర్వే చేశామన్నారు. ఇది ఒక మోడల్ డాక్యుమెంట్‌గా పనిచేస్తుందని తెలిపారు. పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తరువాత సభలో ప్రవేశపెట్టామన్నారు . విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ అవకాశాలు కల్పించడానికి సర్వే పని చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వాన్ని అన్ని పార్టీలు అభినందించాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతీ గ్రామంలో, తండాల్లో ఎన్యూమరేటర్లు పకడ్బందీగా వివరాలు సేకరించారని తెలిపారు. ప్రతీ 150 ఇండ్లను ఒక యూనిట్‌గా గుర్తించి ఎన్యూమరేటర్లను కేటాయించి వివరాలు సేకరించామని 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజులు కష్టపడి ఈ నివేదికను రూపొందించారని చెప్పారు. 56 శాతం ఉన్న బీసీలకు సముచిత గౌరవం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచేలా నివేదికను రూపొందించడానికి కృషి చేసిన అందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు.
సర్వే లెక్కల ప్రకారం.. తెలంగాణలో ఎస్సీలు 17.43 శాతం, సర్వే ప్రకారం ఎస్సీలు 61,84,319 మంది, బీసీలు (ముస్లిం మైనార్టీ మినహా) 46.25 శాతం, బీసీలు (ముస్లిం మైనార్టీ మినహా) 1,64,09,179 మంది, ఎస్టీలు 37,05,929 మంది 10.45 శాతం. ముస్లిం మైనార్టీలు 44,57,012 మంది 12.55 శాతం. ముస్లిం మైనార్టీల్లో బీసీలు 35,76,588 మంది 10.08 శాతం. ముస్లిం మైనార్టీల్లో బీసీలు 8,80,424 మంది 2.48 శాతం. ఓసీలు 56,01,539, మంది 15.79 శాతం, ముస్లిం మైనార్టీలు మినహా ఓసీలు 47,21,115 మంది 13.31 శాతం, ఎస్టీలు 37,05,929 మంది 10.45 శాతం, ముస్లిం మైనారిటీ ఓసీలు 8,80,242 మంది 2.48 శాతం ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన

(మొదటి పేజీ (తరువాయి)



82 రోజుల్లో కమిషన్ తన నివేదికను అందించింది. 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను 3 గ్రూపులకు పంచుతూ కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీల్లో మొత్తం 59 ఉప కులాలను గ్రూప్–1, 2, 3గా వర్గీకరించాలని కమిషన్ సిఫారసు చేసింది.గ్రూప్–1లోని 15 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ (జనాభా 3.288 శాతం), గ్రూప్–2లోని 18 ఎస్సీ ఉపకులాలకు 9శాతం రిజర్వేషన్ (జనాభా 62.74 శాతం), గ్రూప్–3లోని 26 ఉప కులాలకు 5శాతం రిజర్వేషన్ (జనాభా 33.963శాతం) కల్పించాలని వర్గీకరణ కమిషన్ తన నివేదికలో పేర్కొంది. ఎస్సీ కులాల గ్రూప్‌లకు రోస్టర్ పాయింట్లు, క్రిమీలేయర్ విధానాన్ని కూడా అమలు చేయాలని కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీ వర్గీకరణ, కులగణన.. నా రాజకీయ జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన అంశాలు. నా రాజకీయ జీవితంలో ప్రత్యేకంగా గుర్తుండి పోతుందని సిఎం రేవంత్ అన్నారు. ఎందరో ముఖ్యమంత్రులకు రాని అవకాశం నాకు వచ్చింది. చాలా రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఓటు బ్యాంకుగా చూశాయి తప్ప.. ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే ప్రయత్నం చేయలేదు. అందుకే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడం ద్వారా సమాజంలో తరతరాలుగా నిర్లక్ష్యానికి, దోపిడీకి గురైన వారికి న్యాయం చేయాలని సంకల్పించాం. వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరుతున్నా అని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. 30, 40 ఏళ్ల నాటి ఆకాంక్ష నేడు సాకారం అవుతోందని మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. ఎస్సీ వర్గీకరణ వల్ల కొందరిలో భయం, అభద్రతాభావం కలుగుతోంది. వర్గీకరణ వల్ల ఎవరి ప్రయోజనాలకు విఘాతం కలగదు. అంటరానితనం అనేది ప్రపంచం అంతటా ఉంది.
50 ఏళ్ల క్రితమే దళితనేత దామోదరం సంజీవయ్యను ఉమ్మడి రాష్ట్రానికి సీఎంను చేసింది కాంగ్రెస్ పార్టీ. జగ్జీవన్‌రామ్, దామోదరం సంజీవయ్య వంటి వారికి ఉన్నత పదవులు ఇచ్చింది. సామాజిక ఫలాలు అందరికీ అందాలనేది కాంగ్రెస్ పార్టీ తపన. ఎస్సీ వర్గీకరణ నిర్ణయం రాజకీయ కారణాలతో తీసుకోలేదు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి తీసుకున్న నిర్ణయం ఇది. ప్రభుత్వానికి సంబంధం లేకుడా కమిషన్ అధ్యయనం చేసి నివేదిక ఇచ్చింది. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఉంటుందని ఏఐసీసీ ఎప్పుడో చెప్పిందని పేర్కొన్నారు.

# కులగణన సర్వేపై సభలో వాడీవేడి చర్చ



హైదరాబాద్,ఫిబ్రవరి4
బిసి కులగణన సర్వేపై తెలంగాణ అసెంబ్లీలో వాడీ వేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను సీఎం రేవంత్‌రెడ్డి తిప్పికొట్టారు. భారాస నేతలు సర్వేలో ఎందుకు పాల్గొనలేదని నిలదీశారు. ఇలా పాల్గొనని నేతలకు సభలో మాట్లాడే అర్హత లేదన్నారు. వారికి మైక్ ఇవ్వొద్దని స్పీకర్‌ను కోరారు. 'కులగణన సర్వే 50 రోజులు జరిగితే .. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు పద్మారావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌నగర్ భాజపా ఎంపీ డీకే అరుణ సర్వేలో పాల్గొనలేదు. సర్వేలో భూమి వివరాలు చెప్పాలని ఫామ్‌లో ఒక కాలమ్ ఉంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎవరూ సమాచారం ఇవ్వలేదు. 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొంటే.. ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ భూముల వివరాలు ఇచ్చారు. కానీ, భూముల వివరాలు అడగ్గానే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు భయపడి సర్వేలో పాల్గొన లేదు' అని అన్నారు. గత ప్రభుత్వం సమగ్రసర్వే నివేదికను ఎందుకు బయటపెట్టలేదోచెప్పాలన్నారు. దానిని పబ్లిక్డొమైన్‌లో ఎందుకు పెట్టలేదన్నారు. ఆనాడు అధికారికంగా అసెంబ్లో ఎందుకు పెట్టలేదని బిఆర్ ఎస్‌ను నిలదీసారు. ఇదే సందర్భంలో రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ అవసరం కనుక అసెంబ్లీలో తీర్మానం చేసినా లాభం లేదన్నారు. అందుకే పార్టీ పరంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పక్షాన బీసీలకు 42శాతం సీట్లు ఇస్తాం అని ప్రకటించారు. అన్ని పార్టీలు దీనికి కట్టుబడి ఉంటాయా అని ప్రశ్నించారు.

## తెలంగాణ సచివాలయానికి బెదిరింపు కాల్స్.

హైదారాబాద్ ఫిబ్రవరి 04 చార్మినార్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్.తెలంగాణ సచివాలయంలో భద్రతా వైఫల్యం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. ఇటీవల నకిలీ ఐడీ కార్డుతో ఓ వ్యక్తి సచివాలయంలో హల్‌చల్ చేశాడు. రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఖమ్మం జిల్లాకు చెందిన భాస్కర్ రావు ఫేక్ ఐడీ కార్డు సృష్టించుకున్నాడు.తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి గుర్తుతెలియని దుండగుడు ఫోన్ చేసి బెదిరింపులకు దిగడం తీవ్ర కలకలం రేపుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలో అర్జీలు, ఫిర్యాదుల విభాగానికి ఓ దుండగుడు ఫోన్ చేశాడు. అనంతరం ఉద్యోగులు, సిబ్బందిపై బెదిరింపులకు దిగాడు. మూడ్రోజులుగా ఇదే విధంగా కాల్స్ చేస్తూ ఉద్యోగులను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. సీఎంవో కార్యాలయం ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సాంకేతికత సహాయంతో నిందితుడి నంబర్ ట్రేస్ చేశారు. అనంతరం దుండగుడు ఉన్న ప్రాంతానికి వెళ్లి అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఫోన్ చేయడానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. నిందితుడే ఫోన్ చేశాడా? అతని వెనక మరెవరైనా ఉన్నారా? ఫోన్ చేయడానికి గల కారణాలు ఏంటి? అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

## నందిగామ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా మండవ కృష్ణకుమారి





విజయవాడ,ఫిబ్రవరి4
ఎన్టీఆర్ జిల్లా నందిగామ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా మండవ కృష్ణకుమారి ఎన్నికయ్యారు. ఛైర్‌పర్సన్ ఎన్నిక సందర్భంగా పట్టణంలోని జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎక్స్ అఫీషియో సభ్యురాలు, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో పాటు 18 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. ఈ క్రమంలో నిర్వహించిన ఎన్నికలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిపి కృష్ణకుమారికి 15 మంది మద్దతు లభించింది. వైకాపా అభ్యర్థి ఓర్సు లక్ష్మికి కేవలం ముగ్గురే మద్దతు తెలిపారు. దీంతో ఛైర్‌పర్సన్‌గా కృష్ణకుమారి ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ధ్రువీకరణ పత్రాన్ని ఎన్నికల ప్రత్యేకాధికారి, ఆర్డీవో బాలకృష్ణ ఆమెకు అందజేశారు. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వైకాపా–13, తెదేపా–6, జనసేన–1 చొప్పున గెలిచారు. ఆ తర్వాత తెదేపా నుంచి ఒకరు వైకాపాలో చేరారు. ఛైర్‌పర్సన్‌గా వైకాపా నుంచి మండవ వరలక్ష్మి, వైస్‌ఛైర్‌పర్సన్‌గా మాడుగుల నాగరత్నం ఎంపికయ్యారు. ఆ తర్వాత వీరు చనిపోయారు. ప్రస్తుతం ఏడుగురు కౌన్సిలర్లు వైకాపాను వీడి తెదేపాలో చేరడంతో తెదేపా బలం 5 నుంచి 12కు పెరిగింది. జనసేనతో కలిపితే 13. ఎమ్మెల్యేతో కలిపి 14 ఓట్లు ఉన్నాయి. వైకాపాలో ఐదుగురు మిగలగా.. వీరిలో ఒకరు రాజీనామా చేయడంతో నలుగురే మిగిలారు. ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్‌తో కలిపి ఆ పార్టీకి ఐదు ఓట్లున్నాయి. తాజాగా జరిగిన ఛైర్‌పర్సన్ ఎన్నికలో వైకాపాకు కేవలం ముగ్గురే మద్దతు తెలపడం గమనార్హం.

# పీ4 విధానంపై ప్రజల అభిప్రాయాల సేకరణకు పోర్టల్

(మొదటి పేజీ (తరువాయి)

ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను తీసుకునేందుకు ప్రత్యేకంగా పోర్టల్‌ను తీసుకురావాలని అధికారులను సీఎం ఆదేశించారు. పేదరిక నిర్మూలన విషయంలో ప్రజల అభిప్రాయాలు, ఆలోచనలను తీసుకుని పీ4 విధానాన్ని అమలు చేయనున్నట్లు సీఎం తెలిపారు. సచివాయంలో ప్లానింగ్ శాఖపై సమీక్ష సందర్భంగా పీ4 కార్యక్రమం ప్రారంభంపై అధికారులతో చర్చించారు. పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలతో పాటు కొంత ఉన్నత స్థాయిలో ఉన్నవారు పేదలకు సాయం చేసేందుకు ముందుకొస్తున్నారని, వీరందరినీ ఒక గొడుగు కిందకు తెచ్చి పీ4 విధానం అమలు చేస్తామని చెప్పారు. ఇదే సమయంలో ప్రత్యేక సర్వే ద్వారా అట్టగుడున ఉన్న వర్గాలను గుర్తించి వారికి సాయం అందేలా చేస్తామన్నారు. దీనికోసం అవసరమైన డేటాను సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు తమ సొంత ఊళ్లు, మండలాలను అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారని, అలా ఆసక్తి ఉన్న వారిని స్వయంగా ఆహ్వానించి ఉగాది రోజున పీ4 కార్యక్రమాన్ని ఆవిష్కరిస్తామన్నారు. పబ్లిక్–ప్రైవేట్–పీపుల్స్–పార్ట్నర్‌షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలకు అడుగులు వేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్, ప్లానింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు

# ఇది ప్రజాస్వామ్య ఓటమి

అమరావతి,ఫిబ్రవరి4:తిరుపతి మున్సిప్ల డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో వైసీపీ ఓటమిపై రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉప మేయర్ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి ఓటమిని ప్రజాస్వామ్య ఓటమిగా మాజీ మంత్రి ఆర్కే రోజా అభివర్ణించారు. తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డా. శిరీషని విధుల నిర్వహణలో అవమానించారని ఆమె మండిపడ్డారు. తిరుపతి కార్పొరేషన్ సమావేశం లోపల జరుగుతుంటే బయట మేయర్ శిరీష ఆందోళన చేసే పరిస్థితి దేనికి సంకేతమని ప్రశ్నించారు. తిరుపతి ఎంపి గురుమూర్తి ప్రయాణిస్తున్న బస్సు పై దాడి చేశారని.. నిన్న బస్సులో బయలుదేరిన వైసీపీ కార్పొరేటర్లు ఇవాళ రాలేదన్నారు. మాతో నిన్న వచ్చి నేడు ఎన్నికల్లో మాకు వ్యతిరేకంగా ఓటు వేయడం నిన్న రాత్రి జరిగిన పరిణామాలకు కొనసాగింపు కాదా అని ప్రశ్నించారు. మున్సిపల్ కార్పొరేషన్ లో ఒక్క ఓటు ఉన్న టీడీపీ కార్పొరేటర్ తిరుపతి డిప్యూటీ మేయర్‌గా గెలిచారన్నారు. వైసీపీ విప్ జారీ చేసింది. రిటర్నింగ్ అధికారి మా సభ్యులు విప్ దిక్కరించిన కారణంగా కార్పొరేటర్లను అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# కులగణనకు కేబినేట్ ఆమోదం

హైదరాబాద్,ఫిబ్రవరి4 తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అవడం హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. ఫిరాయింపు మీద లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. తాజాగా ఈ వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రొసీజర్‌లో భాగంగానే ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయని తెలిపారు. సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా క్యాబినేట్ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఈ రోజు దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. భవిషత్తులో ఈ రోజు తాము ప్రవేశపెట్టే డాక్యుమెంట్ రిఫరెన్స్ తీసుకోవాలన్నారు. 2011 జనాభా లెక్కల తర్వాత మళ్లీ తామే చేశామన్నారు. 2014 లెక్కలు ఎక్కడ ఉన్నాయో చేసిన వాళ్లే చెప్పాలన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కులగణన చేయడం లేదన్నారు. కులగణన వల్ల 76 శాతం బీసీ, ఎస్సీ, మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. కులగణన చేసి చరిత్ర సృష్టించామన్నారు. పకడ్బందీగా సర్వే చేసి సమాచారం సేకరించామని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత లేదని ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. బీఆర్ఎస్‌ను తాము పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. ప్రతిపక్ష నేత సభకు రావాలి కదా అని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల మీదా ఆయన రియాక్ట్ అయ్యారు. కోర్టు ఆదేశాలతో బీసీ రిజర్వేషన్లపై కమిషన్ వేశామన్నారు. కోర్టు ఆదేశాల మేరకు కమిషన్ డెసిషన్ తీసుకుంటుందని పేర్కొన్నారు.

# బంగారం ధరలకు రెక్కలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి4 అమెరికా వస్తువులపై పన్ను విధిస్తామని కెనడా ప్రకటించగా, చైనా కూడా ప్రతిస్పందించనున్న నేపథ్యంలో సోమవారం అమెరికా సహా ప్రపంచవ్యాప్త స్టాక్‌మార్కెట్లు నష్టపోయాయి. అనిశ్చితి పరిస్థితుల్లో ఆర్థికంగా భరోసా ఇచ్చే పసిడిపైకి పెట్టుబడులు మళ్లడంతో అంతర్జాతీయ విపణిలో పుత్తడి ధర కొండెక్కింది. డాలర్ విలువ రూ.87.11కు చేరినందున, దేశీయంగా బంగారం ధర పెరుగుదల మరింత అధికంగా కనపడుతోంది. హైదరాబాద్ బులియన్ విపణిలో 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్లు/999 స్వచ్ఛత) బంగారం ధర తొలిసారిగా సోమవారం రూ.86,000ను తాకింది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాముల) ధర 2,829.57 డాలర్లకు చేరడం ఇందుకు నేపథ్యం. అయితే తదుపరి కొంత లాభాల స్వీకరణతో రాత్రి 11.30 గంటల సమయానికి ఔన్సు బంగారం ధర 2820 డాలర్లకు దిగి రావడంతో, హైదరాబాద్ బులియన్ విపణిలోనూ రూ.85,880 వద్ద ట్రేడ్ అవుతోంది. . జనవరి 30న తొలిసారిగా 10 గ్రా.మేలిమి బంగారం ధర రూ.84,000కు, మరుసటిరోజు రూ.85,000ను తాకగా, సోమవారం రూ.86,000కు చేరడంతో కొనుగోలుదార్లు బెంబేలెత్తుతున్నారు. కిలో వెండి ధర రూ.96,400 వద్ద ఉంది.

# అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ పార్టీ

- ఈనెల 6 నుండి కార్యకర్తల సమావేశాలు.
- ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ను ఎండగడుతామని వెల్లడి.
- జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి.



ఇబ్రహీంపట్నం, సూర్య టుడేన్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 4అందమైన అబద్ధాలు చెప్పి అధికారం లోకొచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ అబద్ధాలతోనే కాలం వెళ్లదీస్తున్నదని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలోని మండలాల బిఆర్ఎస్ పార్టీ కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.గత శాసనసభ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు , 420 హామీలతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి మహిళలకు ఫ్రీ బస్సు మాత్రమే అమలు చేయగలిగిందని చెప్పారు. బస్సుల సంఖ్య తగ్గించడంతో ఆ బస్సులు సిగపట్లకు వేదికలుగా మారాయని, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని అన్నారు.రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు , 500 కే వంట గ్యాస్ , రెండు లక్షల రుణమాఫీ సగం మందికి కూడా సక్రమంగా అందలేదని ఆయన దుయ్యబట్టారు. అరకొరగా అమలైన వీటిని సంపూర్ణంగా అమలు చేసినట్టు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.కేసీఆర్ పాలనలో విడుదల చేసిన 7600 కోట్ల రైతుబంధు నిధులు గత పార్లమెంటు ఎన్నికల ముందు రైతుల ఖాతాల్లో వేశారని , కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా రైతు భరోసా నిధులు ఇవ్వలేదని అన్నారు.రెండు సార్లు రైతు భరోసా నిధులు ఎగ్గొట్టి , ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల కోసం పథకాల పేరిట నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. నాట్లప్పుడు ఇవ్వాల్సిన డబ్బులు ఓట్లప్పుడు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ మోసపు నైజానికి నిదర్శనమన్నారు.రెండు లక్షల ఉద్యోగాలు , నాలుగు వేల నిరుద్యోగ భృతి , ఐదు లక్షల విద్యా భరోసా కార్డు , విద్యార్థినులకు స్కూటీలు , మహిళలకు నెలకు 2500 , వృద్ధులకు 4000 పింఛన్లు , వికలాంగులకు 6000 పింఛను , కళ్యాణలక్ష్మి తులం బంగారం , 12 లక్షల దళితబంధు తదితర 420 హామీలు అమలు కాంగ్రెస్ పార్టీ తుంగలో తొక్కిందని ఆయన విమర్శించారు.మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 6 నుండి మండలాల వారీగా కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు బుగ్గరాములు , చీరాల రమేష్ , కొత్త కిషన్ గౌడ్ , కార్యదర్శులు బహదూర్ నాయక్ , గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి , పాశ్చ భాష , జిల్లా నాయకులు జక్క రాంరెడ్డి , పూజారి చక్రవర్తి గౌడ్ , లెక్కల విఠల్ రెడ్డి , చిన్నోళ్ల యాదయ్య , నర్సింగ్ వెంకటేష్ గౌడ్ , బుస్సు పుల్లారెడ్డి , మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఏర్పుల చంద్రయ్య,మాజీ ఎంపిపి కృపేష్ , సొసైటీ ఛైర్మన్లు తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి , మంచిరెడ్డి మహేందర్ రెడ్డి , బిట్ల వెంకట్ రెడ్డి , నాయకులు ఏనుగు భరత్ రెడ్డి , రవిగౌడ్ , సీక సాయికుమార్ గౌడ్ , బద్రినాథ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ కు మద్దతుగా నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



చింతపల్లి, సూర్యటుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 4
ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా బడ్జెట్ రూపొందించారని చింతపల్లి మండల శాఖ అధ్యక్షుడు సముద్రాల నగేష్ అన్నారు. కేంద్ర బడ్జెట్ కు మద్దతుగా భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి చింతపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమన్యాయం చేసిందని శనివారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో సహకార సమాఖ్య స్ఫూర్తిని గౌరవిస్తూ పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల సంక్షేమానికి బడ్జెట్ పెద్దపీట వేసిందని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత ఇన్ కమ్ టాక్స్ పరిధిని 12 లక్షలకు పెంచడం చాలా పెద్ద నిర్ణయమని, మధ్య తరగతి వర్గానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎం ఎస్ ఎంఈ లు చిన్న పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తూ కేటాయింపును 5 కోట్ల నుంచి 10 కోట్లకు పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపన జరుగుతుందన్నారు. అన్ని సంక్షేమ పథకాలకు నిధులను పెంచిన కేంద్ర ప్రభుత్వం, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో మరో అడుగు ముందుకేసిందని స్పష్టం చేశారు.
ప్రధానమంత్రి మోదీ కి, ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో శివర్ల రమేష్ యాదవ్, వెన్నం శేఖర్, కుకుడపు రామకృష్ణ, పిల్లి వెంకన్న, నాళ్ళ శివకుమార్, కుందేళ్ళ చెన్నయ్య, బొడ్డు మహేష్, గజ్జ అభినవ్ గౌడ్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, కొడిదాల శ్రీనివాస్,బొలసాని సత్యనారాయణ, ముచ్చర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మార్జిన్స్ ధ్వంసమై పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

అరికట్టే పనిలో థర్డ్ బెటాలియన్ సైనికుల శ్రమదానం.



ఇబ్రహీంపట్నం, సూర్య టుడేన్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 4: ఇటీవల రోడ్డు ప్రమాదాల సంఖ్య గణణీయంగా పెరుగుతోంది. ఇబ్రహీంపట్నం నుండి నాగన్ పల్లి వెళ్లే సింగిల్ రోడ్డు ఇరువైపులా కోతకు గురై గుంతలు ఏర్పడి వచ్చిపోయే వాహనాలు అదుపు తప్పుతున్నాయి. ఈ ఘటనల్లో పలువురు ప్రాణాలు కోల్పోతుండగా, ఎందరో జీవితాంతం వైకల్యంతో బతకాల్సి వస్తోంది. అతి వేగాన్ని అదుపు చేయలేక, సూచికల బోర్డులను పాటించక, మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం వంటి కారణాల వల్ల విద్యార్థులు, వ్యాపారస్తులు,రైతులు ప్రయాణించే క్రమంలో రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. ఈ పరిస్థితులను గమనించిన థర్డ్ బెటాలియన్ పోలీసు బలగాల సిబ్బందితో రోడ్డుకు ఇరువైపులా గుంతలను మట్టితో నింపి, రోడ్డుకు అడ్డుగా వస్తున్న చెట్లను నరికి వేసి తాత్కాలిక మరమత్తులతో శ్రమదానం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం నుండి ఈ రహదారితో చాలా గ్రామాలకు లింకు రోడ్లు ఉన్నాయని, జరుగుతున్న ప్రమాదాలను పరిగణలోకి తీసుకుని సంబంధిత అధికారులు రోడ్డు విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో థర్డ్ బెటాలియన్ కమాండెంట్ సయ్యద్ జమీల్ పాషా, అదనపు కమాండెంట్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమాండెంట్ సోమని, ఆర్ ఐ ఎస్ సంజీవరెడ్డి,వెంకటరమణ, మహేష్ తదితర పోలీస్ బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

## హలో మాదిగ విద్యార్థి... ఛలో హైదరాబాద్.

ఎం ఎస్ ఎఫ్ ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్.




చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 4 చింతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నాడు లక్షల డప్పులు - వేల గొంతులు మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.
పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించబోయే "లక్షల డప్పులు - వేల గొంతులు" వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఎం ఎస్ ఎఫ్ మండలం అధ్యక్షులు రమేష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ నియోజకవర్గం ఎం ఎస్ ఎఫ్ ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో జరుగు "లక్షల డప్పులు - వేల గొంతులు" మాదిగల భారీ సాంస్కృతిక మహా ప్రదర్శనకు ప్రభుత్వం కళాశాలలో ఉన్న ప్రతి మాదిగ విద్యార్థులు తరలిరావాలని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సామాజిక న్యాయమని సబ్బండ వర్గాల ప్రజలు,ప్రజాస్వామిక వాదులు మద్దతు తెలుపుతున్నారని ఇలాంటి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై ప్రతి మాదిగ డప్పును భుజాన వేసుకొని సిద్ధపడి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ మండల ఉపాధ్యక్షులు నల్ల కాశయ్య, ఎం ఎస్ ఎఫ్ మహిళా మండల అధ్యక్షురాలు అంకుర్ అఖిల, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆదర్శ పాఠశాల,జూనియర్ కళాశాల అడ్మిషన్లకై కరపత్రం విడుదల




చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 4
విద్యా సంవత్సరం 2025-26 కొరకు 6వ తరగతిలో (100 సీట్లు), 7,8,9, 10వ తరగతిలో మిగిలిఉన్న సీట్ల కొరకు అడ్మిషన్లు ప్రారంభమైనవని,ఇందుకుగాను ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి నీరుడు అంజయ్య, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ అమూల్త్ జమాల్ ఆస్రా తెలిపారు. తేది: 6-01-2025 నుండి 28-02-2025 వరకు అవకాశం కలదని మండల విద్యాధికారి ఎన్. అంజయ్య, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం సమక్షంలో మంగళవారం నాడు మండల వనరుల కేంద్రం ఆవరణలో కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ చింతపల్లి మండలంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన ఏకైక ఇంగ్లీష్ మీడియం స్కూల్ అని, ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, రెండు జతల యూనిఫాం కళాశాల బాలికలకు హాస్టల్ వసతి కలదు.వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థిని, విద్యార్థులకు బస్సు సౌకర్యం కలదని, బాల, బాలికలకు వేరు వేరుగా సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో వసతి సౌకర్యం కలదు. బాలికలకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఇవ్వబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటరెడ్డి, అభిలాష్, రవీందర్ రెడ్డి, సురేష్,కరుణాకర్, రాజశేఖర్ రెడ్డి, మాధవి, భార్గవ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణపనులు పరిశీలన



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 4 ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 21వ వార్డులో సాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నుండి మంచాల్ లింక్ రోడ్డు వరకు జరుగుతున్న రోడ్డునిర్మాణ పనులను మంగళవారం మాజీ మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి పరిశీలించారు. 70 లక్షలు రూపాయలతో నిర్మిస్తున్న
రోడ్డునిర్మాణంలో నాణ్యత పాటించాలన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బర్ల మంగా జగదీశ్వర్ యాదవ్, స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి చెన్నకేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 4:
కోరిన కోరికలు తీర్చే దైవంగా భావిస్తూ చింతపల్లి మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవం 9 వ,వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగగా నిర్వహించారు. వేలాది మంది భక్తుల నడుమ ఘనంగా చెన్నకేశవర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని వేదమంత్రోచారణ కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా కనులారవిదంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని వేలాది మంది భక్తుల నడుమ ఆలయ కమిటీ నిర్వాహకులు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వేలాది మంది భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్ యాపిల్ ఆస్పత్రికి చెందిన డాక్టర్ విజయ్ కుమార్ ,వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జక్కుల



సత్యనారాయణ, కూన మహేందర్, కూన సత్తయ్య కూన రాములు, కూన పరమేష్, కూన వెంకటయ్య, కూన శ్రీరాములు, జక్కుల మహేష్, ఆంజనేయులు, గొల్లపల్లి గ్రామ ప్రజలు. పాల్గొని స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# విజ్ఞానం కోసం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయం

**మండల విద్యాధికారి మల్లికార్జునరావు.**




నాంపల్లి, సూర్య టుడే ఫిబ్రవరి 4 నాంపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి మల్లికార్జున్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కోట్ల రూపాయలు అందరి దగ్గర ఉన్నా సహాయం అందించడానికి వెనుకాడుతున్న ఈ రోజులలో విద్యాభివృద్ధి కోసం తన వంతుగా ఏదో చేయాలని సంకల్పంతో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చెల్లం పాండురంగారావు చాలా సంతోషకరమని ఆయన అన్నారు. విద్యార్థులు స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకొని కష్టపడి ఇష్టంగా చదివి మంచి రిజల్ట్ సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు విద్యార్థుల భవిష్యత్తు ఎదుగుదలకు ఉపయోగపడే విధంగా ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆయన అన్నారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ భవిష్యత్తులో విద్యార్థుల విజ్ఞానం కోసం మరెన్నో కార్యక్రమాలు చేపట్టి సమాజ మార్పు కోసం ఫౌండేషన్ నిర్వహించే కార్యక్రమాలు దోహదపడతాయని ఇలాంటి సేవా భావంతో విజ్ఞానాన్ని పెంపొందించడం కోసం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పెట్టుకున్న లక్ష్యానికి చేరాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఆలపించిన గేయాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి

అనంతరం విద్యార్థులకు పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు పాఠశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి చేతుల మీదగా 100 మంది విద్యార్థులకు ఇంగ్లీష్ మ్యాథ మెటిక్స్ సైన్స్ స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, శంకర్, అర్జున్, సత్యనారాయణ, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడికి బయలు దేరుతున్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్




జహీరాబాద్, సూర్య టుడే న్యూస్ ఫిబ్రవరి 4: తమ పదవి కాలంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర సర్పంచుల జెఏసి ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ఉదయం జహీరాబాద్ నుండి హైదరాబాద్ తరలి వెళ్తున్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, తాజా మాజీ సర్పంచులు చిన్న రెడ్డి (శేఖపూర్) విజయ్ ( రాయిపల్లి ) లను పట్టణంలోని అతిథి హెూటల్ వద్ద జహీరాబాద్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. తమ పదవి కాలం ముగిసి ఒక సంవత్సరం గడిచిపోయినా ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో మంగళ వారం నాడు రాష్ట్ర సర్పంచుల జెఏసి అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో జాహీరాబాద్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఉదయమే హైదరాబాద్ కు తరలి వెళ్ళడానికి సిద్ధం కావడంతో ముందస్తుగా పోలీసులుఅరెస్టు చేశారు. ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఉద్యమానికి సిద్ధమైనట్టు తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పంచాయతీలో నిధులు అందుబాటులో లేకపోయినప్పటికీ సర్పంచులు అప్పు చేసి మరి అభివృద్ధి పనులు చేశారని, ఆ బిల్లులు చెల్లించకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గ్రామ ప్రథమ పౌరులుగా ఉండి ప్రజలకు సేవలందించిన మాజీ సర్పంచ్ లు తమ బిల్లుల కోసం అడిగే ప్రయత్నం చేస్తే పోలీసులు అరెస్టు చేయడం తగదని ఆయన ఖండించారు. తదనంతరం పోలీసులు సొంత పూచీకత్తు పై విడుదల చేసారు.

## ఈరోజు 1000 గొంతుకల లక్ష డప్పుల కార్యక్రమంలో మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ సభను విజయవంత చేయాలని నియోజవర్గ ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ గోపాల్ మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో.



గుడిపల్లి ఉమ్మడి పీఏ పల్లి మండలం సాయి సూర్య న్యూస్ టుడే ఫిబ్రవరి 4 ఉమ్మడి పీఏ పల్లి మండలంలో లక్ష డప్పుల వి గుర్తుకుల పోషను ఆవిష్కరణ కార్యక్రమంలో దేవరకొండ ఇంచార్జ్ గోపాల్ మరియు మండల ఇంచార్జి ఎమ్మార్పీఎస్ మహేందర్ పోలే మాదిగ ఉమ్మడి మండలం అధ్యక్షుడు ఎమ్మార్పీఎస్ అధ్యక్షతన మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర నరేందర్ మాదిగ ఆదాస్ రమేష్ మాదిగ ఉపాధ్యక్షుడు మద్దిమడుగు సాయి రవణంపల్లి వెంకటయ్య హైటెక్ శీను మద్దిమడుగు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగడం జరిగింది అదేవిధంగా వారు మాట్లాడుతూ చలో హైదరాబాద్ ఎస్సీ వర్గీకరణ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు సభను విజయవంతం చేయాలని ఉమ్మడి పీఏ పల్లి గుడిపల్లి మండలంలో గ్రామాలలో కమిటీలు ఏర్పాటు చేస్తూ గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పాటు చేస్తూ ప్రతి గ్రామంలో డప్పు చప్పుడుతో సభకు హాజరు కావాలంటూ మాట్లాడడం జరిగింది వారితో పాటు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతంగా జరిగిందని వారు కోరారు

# వెయ్యి గొంతుకలు - లక్ష డప్పుల కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ



గుడిపల్లి, సాయి సూర్య న్యూస్ టుడే ఫిబ్రవరి 4 ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలని నియోజవర్గ ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ గోపాల్ మహేందర్ మాదిగ అన్నారు. ఉమ్మడి పీఏ పల్లి మండలంలో లక్ష డప్పులు – వేయి గొంతుకలు పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ చలో హైదరాబాద్ ఎస్సీ వర్గీకరణ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు సభను విజయవంతం చేయాలని ఉమ్మడి పీఏ పల్లి గుడిపల్లి మండలంలోని గ్రామాలలో కమిటీలు ఏర్పాటు చేస్తూ గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పాటు చేస్తూ ప్రతి గ్రామంలో డప్పు చప్పుడుతో సభకు హాజరు కావాలంటూ మాట్లాదారు. వారితో పాటు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో దేవరకొండ ఇంచార్జ్ గోపాల్,మండల ఇంచార్జి ఎమ్మార్పీఎస్ మహేందర్ పోలే మాదిగ, ఉమ్మడి మండలం అధ్యక్షుడు ఎమ్మార్పీఎస్ అధ్యక్షతన మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర నరేందర్ మాదిగ, ఆదాస్ రమేష్ మాదిగ, ఉపాధ్యక్షుడు మద్దిమడుగు సాయి, రవణంపల్లి వెంకటయ్య, హైటెక్ శీను, మద్దిమడుగు కరుణాకర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ సిఐటియు నూతన కార్యవర్గం ఎన్నిక.



జహీరాబాద్ సూర్య టుడే ఫిబ్రవరి 4 తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్ స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కృష్ణ, ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్, జయరాజు, ప్రధాన కార్యదర్శిగా యేసు, కార్యదర్శులు మొగులమ్మా , లలితమ్మ, కోశాధికారి శ్రీనివాస్, కమిటీ సభ్యులు జయరాజ్ ,తిరుమలేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ . మహి పాల్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలపై ఈ కార్యవర్గం ఉద్యమాల పోరాటాలు నిర్వహించాలని సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని మహిపాల్ పిలుపునిచ్చారు.

# మాజీ ఎమ్మెల్యే ను పరామర్శించిన - బిఆర్ఎస్ నాయకులు



చండూర్ ఫిబ్రవరి 4 (సూర్య టుడే): జనగాం జిల్లా జఫర్గడ్ మండలం ఉప్పుగల్ లో గ్రామంలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ తల్లి కీ.,శే.,ఆరూరి వెంకటమ్మ పార్థిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరుకుంటున్నాను. బిఆర్ఎస్ పార్టీ చండూరు మున్సిపాలిటీ కో కన్వీనర్ ఇరిగి రామన్న, చండూరు మున్సిపాలిటీ 4వ వార్డు అధ్యక్షులు ఇరిగి రామకృష్ణ, తెలంగాణ ఉద్యమ కారుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పులిజాల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చండూర్ మండల కేంద్రంలో పాలాభిషేకం



చండూర్ ఫిబ్రవరి 4 (సూర్య టుడే):
భారతీయ జనతా పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో చండూరు కేంద్రంలో నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ 2025-26 కేవలం లెక్కల పద్దు మాత్రమే కాదిది గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీ దార్శనికత,స్వావలంబన, వృద్ధి, శ్రేయస్సుతో కూడిన వికసిత్ భారత్ కు ఒక రోడ్ మ్యాప్, సాహసోపేతమైన, సమ్మిళిత, భవిష్యత్తుకు బంగారు బాట పరిచేలా ఉన్న బడ్జెట్ ను రూపొందించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేద, మధ్య తరగతి ప్రజల కోసం పన్నెండు లక్షల రూపాయల వరకు ఇన్కమ్ టాక్స్ లేకుండా చేసినందున దేశ ప్రజల తరపున వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్దన్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి, ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నేపర్తి యాదగిరి, యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రావిరాల శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి పడసనబోయిన శ్రీను, మండల ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వధువరులను ఆశీర్వదించిన - కాంగ్రెస్ నాయకులు



చండూర్ ఫిబ్రవరి 3 (సూర్య టుడే): చండూరు మున్సిపాలిటీ 4 వార్డ్ వాస్తవాలు ఇరిగి నరసింహ శాంతమ్మ మూడోవ కుమారుడు ఇరిగి దేవ- శ్వేత శ్రీ పెళ్లి కీ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత, మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్, ఇర్గి నర్సింహ్మా, ఇర్గి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇర్గి మల్లేష్, ఇర్గి వెంకటేశం, మద్రి మల్లేష్, ఇర్గి సుధాకర్, ఇర్గి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## 25వ పాత పంటల జాతర జహీరాబాద్ డిడిఎస్ పస్తాపురం ఆధ్వర్యంలో



ఫిబ్రవరి 4 సూర్య న్యూస్ కోహిర్ మండలం లో బిలాల్పూర్ గ్రామంలో మహిళలు 25వ పాత పంటల జాతర ను ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు బండ్లకు పూజలు చేసి జాతరను ప్రారంభించారు. జాతరలో భాగంగా గ్రామ ప్రజలు ఆటపాటలతో విత్తనాలతో అలంకరించిన ఎడ్లబండ్లను ఊరేగించారు .కార్యక్రమంలో జాతర కోఆర్డినేటార్లు వినయ్ కుమార్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

## అంతక్రియలకు ఆర్థిక సాయం



జహీరాబాద్, సూర్య టుడే న్యూస్ ఫిబ్రవరి 4 కోహిర్ మండలంలోని పిచేర్యాగడి పాత తాండకు చెందిన రామావత్ రాజు సోమవారం రాత్రి తన భార్యతో గొడవపడి ఆత్మహత్య చేసుకొన్నాడు. విషయం తెలుసుకొన్న కాంగ్రెస్ నేత ప్రసాద్ రెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అంతక్రియల ఖర్చు నిమిత్తం రూ.10వేలు మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాథోడ్ వినోద్ కుమార్ ద్వారా అందజేశారు.

## ఘనంగా 25వ పాత పంటల జాతర



జహీరాబాద్,ఫిబ్రవరి 4 సూర్య న్యూస్
కోహిర్ మండలం లో బిలాల్పూర్ గ్రామంలో మహిళలు 25వ పాత పంటల జాతర ను ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు బండ్లకు పూజలు చేసి జాతరను ప్రారంభించారు. జాతరలో భాగంగా గ్రామ ప్రజలు ఆటపాటలతో విత్తనాలతో అలంకరించిన ఎడ్లబండ్లను ఊరేగించారు .కార్యక్రమంలో జాతర కోఆర్డినేటార్లు వినయ్ కుమార్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వివాహ ఆహ్వాన పత్రిక



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 4 గోడకొండ్ల మాజీ సర్పంచ్ అంగిరేకుల విజయ గోవర్ధన్ కుమారుడు ప్రవీణ్ కుమార్– సురుచి వివాహ ఆహ్వానం మొదటి పత్రిక ను దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కు అందజేసి ఆహ్వానించినారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొండూరు పవన్ కుమార్, మాస భాస్కర్ పాల్గొన్నారు.

## ఋగ్వేద పాఠశాలలో కరాటే టాలెంట్ టెస్ట్



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 4ఇబ్రహీ ంపట్నం ఋగ్వేద పాంశాల, మంచాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికల కరాటే టాలెంట్ టెస్ట్ మంగళవారం పాఠశాల ప్రిన్సిపల్ భానుచ దర్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. కరాటే కాంపిటీషన్లో ఋగ్వేద బాలికలు ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా కరాటే గ్రాండ్
మాస్టర్ అశోక్ కుమార్ బాలికలకు బెల్టులు ప్రధానంచేసి, ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలికలు జీ. వర్షిని,తేజశ్రీ, నవనీత, సోన్సిక, ఉర్వి శ్రీ, నందిని, భాను శ్రీ ,తేజ, సహస్ర,పావని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# మా ఇంట్లో రేవంత్‌రెడ్డి ఫొటో లేదు

## ఇంకా కేసీఆర్ ఫొటోనే ఉంది - హైడ్రా తీరుపై మరోసారి మండిపడ్డ దానం నాగేందర్

హైదరాబాద్,ఫిబ్రవరి4ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాపై పలు సందర్భాల్లో నోరువిప్పారు. హైడ్రా వల్ల పేదల జీవితాలు ఆగం అవుతున్నాయని, పిల్లల పుస్తకాలు, సామగ్రి బయటపడేయడంతో బాధకలుగు తుందని అప్పట్లో ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తాజాగా మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. “నేను పోలీసులతో, హైడ్రా విషయంలో కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదు. మా ఏరియాకు వస్తే ఊరుకునేది లేదని రంగనాథ్‌కు చెప్పిన. పేదల ఇండ్లను కూలుస్తాం అంటే ఊరుకోను. అవసరమైతే జైలుకు పోతా కానీ కాంప్రమైజ్ కాను. నా ఇంట్లో వైఎస్, కేసీఆర్ ఫొటోలు ఉన్నాయి. రేవంత్ రెడ్డి ఫొటో ఇంకా రాలేదు” అంటూ దానం నాగేందర్ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడీ వ్యాఖ్యలు సొంత పార్టీలో పెను సంచలనంగా మారాయి. అధికార పార్టీలో ఉండి




ప్రభుత్వానికి వ్యతిరేకంగా దానం వ్యవహరిస్తున్న తీరుపై పార్టీ నేతలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే చింతల్ బస్తీ కూల్చివేతలకు సంబంధించి దానం వ్యవహారతీరును పరిశీలిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ తెలిపారు. తాజాగా మరోసారి అధికారులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలతో పాటు రేవంత్ రెడ్డి ఫొటో విషయంలో ఆయన తీరుపై కాంగ్రెస్ పెద్దల నుంచి రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి. కాగా.. ఆపరేషన్ రోప్‌లో భాగంగా ఇటీవల కాలంలో చింతల్‌బస్తీలో అక్రమ నిర్మాణా లను జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు గుర్తించి కూల్చివేతలు చేపట్టారు. స్థానికుల సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న ఎమ్మెల్యే.. అధికారులపై విరుచుకుపడ్డారు. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడి నుంచి ఇక్కడికి బతకాడానికి వచ్చి.. ఇక్కడే ఉన్న మమ్మల్ని బతకనివ్వరా అంటూ ప్రశ్నించారు. వెంటనే కూల్చివేతలను నిలిపివేయాలంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ హెచ్చరించడంతో అధికారులు అక్కడి నుంచి వెనుదిరిగారు. కానీ దానం చేసిన మాస్ వార్నింగ్ సంచలనం రేపింది.

# తిరుపతి డిప్యూటీ మేయర్‌గా ఆర్సీ మునికృష్ణ

### టీడీపీకి 26, వైసీపీకీ 21 ఓట్లు

అమరావతి,ఫిబ్రవరి4( తిరుపతి డిప్యూటీ మేయర్‌గా ఆర్సీ మునికృష్ణ ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా 26.. వైఎస్సార్‌సీపీకి 21 ఓట్లు పోలయ్యాయి. ఈ సందర్భంగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ మాట్లాడుతూ డిప్యూటీ మేయర్ ఎన్నికలో కూటమి విజయం సాధిస్తుందని నిన్ననే చెప్పామని అనుకున్నది సాధించామని అన్నారు. నిన్న తమ కార్పొరేటర్లు నలుగురిని వైఎస్సార్‌సీపీ నేతలు అడ్డుకుని, కిడ్నాప్ చేశారని.. కిడ్నాప్ అయిన వారందరూ తిరిగి వచ్చేశారని తెలిపారు. మంగళవారం జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 26 ఓట్లతో విజయం సాధించిందన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు అడ్డదారిన గెలవాలని చూశారని.. దానిని తిప్పి కొట్టామని ఆరణి శ్రీనివాస్ చెప్పారు. శ్రీవారి ఆశీస్సులతో ఎన్డీయే కూటమి అభ్యర్థి మునికృష్ణ ఎన్నిక లాంఛనంగా గెలుపొందారని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మునికృష్ణ మాట్లాడుతూ.. 26 మంది సభ్యులు తనకు ఓట్లు వేసి డిప్యూటీ మేయర్‌గా ఎన్నుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు.



తనకు ఓట్లు వేసి గెలిపించిన కార్పొరేటర్లకు, అండగా నిలిచిన ఎమ్మెల్యేకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే స్థానిక మంత్రి, తనకు మద్దతు తెలిపిన ఇతర నాయకులకు మనికృష్ణ ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి అభివృద్ధికి కృషి చేస్తామని, కూటమి నేతలను కలుపుకుని తిరుపతిలో ఎక్కడా ఏ ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేస్తామని చెప్పారు. కాగా తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక ఎంతో ఉత్కంఠభరితంగా జరిగింది.
ముగ్గురు ఎక్స్ ఆఫిషియో నెంబర్లు.. మొత్తం 50 మంది. అయితే ఓటింగ్‌లో 48 మంది పాల్గొన్నారు. ఇద్దరు అనారోగ్యంతో రాలేకపోయారు. దీంతో ఓటింగ్ నిర్వహించిన ఎన్నికల అధికారి ముందు వైఎస్సార్‌సీపీ వాళ్లు చేతులెత్తాలని కోరగా 21 మంది చేతులెత్తారు. తర్వాత కూటమి నేతలు 26 మంది చేతులెత్తారు. దీంతో కూటమి అభ్యర్థి మునికృష్ణ డిప్యూటీ మేయర్‌గా గెలుపొందినట్లు అధికారి ప్రకటించారు. కాగా డిప్యూటీ మేయర్ ఎన్నిక సోమవారం జరగాల్సి ఉంది. కోరం లేక ఎన్నికను అధికారులు వాయిదా వేశారు. ఆదివారం రాత్రి నుంచి తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికపై హైడ్రామా కొనసాగింది. ఆదివారం రాత్రి టీడీపీ శిబిరంపై వైఎస్సార్‌సీపీ నేతలు దౌర్జన్యానికి దిగారు. కార్పొరేటర్‌ను వైఎస్సార్‌సీపీ నేత భూమన లాక్కెళ్లినట్లు టీడీపీ నేతలు ఆరోపించారు. కోరం 25 మంది ఉండాలి. అయితే 22 మంది మాత్రమే ఉన్నారు. దీంతో అధికారులు ఎన్నికల నిబంధనల మేరకు ఎన్నికను మంగళవారం నాటికి వాయిదా వేశారు. దీంతో మంగళవారం గట్టి బందోబస్తు మధ్య డిప్యూటీ మేయర్ ఎన్నిక నిర్వహించారు. మరోవైపు తిరుపతిలో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు తిరుగుబాటు చేశారు. కొంతమంది కూటమిలో చేరారు. పాలనలో తమకు స్వేచ్ఛలేదని కూటమిలో చేరడంవల్ల తమకు గౌరవం పెరిగిందని కార్పొరేటర్లు అన్నారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలు

అమరావతి,ఫిబ్రవరి4రథసప్తమి పర్వదినం సందర్భంగా శ్రీకాకుళం, అరసవెల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్ చంద్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు ప్రజలకు రథసప్తమి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి రాష్ట్ర పండుగగా రథసప్తమి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు జిల్లాపై ఉన్న అభిమానంతో ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసామన్నారు. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు కల్పిస్తున్నారని, ఆదిత్యుడి దర్శనం కోసం సోమవారం రాత్రి నుంచే ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారని.. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయన్నారు. మూడు రోజుల పాటు జరుగుతున్న ఉత్సవాలతో శ్రీకాకుళం పట్టణానికి కొత్త శోభ వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆరోగ్య ప్రదాత దర్శనం కోసం వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తున్నారన్నారు. ఆలయం అభివృద్ధికి చర్యలు చేపట్టామని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి అరసవెల్లి ఆలయాన్ని ప్రసాదం స్కీమ్‌లో చేరుస్తామని చెప్పారు. సూర్య భగవానుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రాచీన దేవాలయాలను కాపాడుకోవాలి అన్నదే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. శ్రీకాకుళం జిల్లా చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా కార్యక్రమం చేయాలనే ఆలోచనతో పకడ్బంధిగా చేశామని చెప్పారు.కాగా అరసవల్లి సూర్యనారాయణ స్వామి నిజరూప దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. ప్రభుత్వ చేసిన ఏర్పాట్లపై వారు ఆనందం వ్యక్తం చేశారు. స్వామివారిని గాయని మంగ్లీ, ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, మామిడి గోవిందరావు తదితరులు దర్శించుకున్నారు. కాగా తిరుమలలో రథసప్తమి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. రథసప్తమి సందర్భంగా మంగళవారం సప్త వాహనాలపై కోనేటిరాయుడు భక్తులకు దర్శనమివ్వనున్నారు. వాహనసేవలను తిలకించెందుకు వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని టీటీడీ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. గ్యాలరీలలో వేచి వుండే భక్తులు ఇబ్బందులు పడకుండా తిరు వీధుల్లోని గ్యాలరీల్లో జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశారు. గ్యాలరీల్లో నిరంతరాయంగా భక్తులకు అన్నపానీయాల సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్యాలరీల్లోకి చేరుకోలేని భక్తులు.. వాహనసేవలను తిలకించేందుకు తిరుమాడ వీధులకు వెలుపల అధికారులు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు.

## హిందూ ధర్మాలు, ఆలయాలు కాపాడటమే సీఎం చంద్రబాబు లక్ష్యం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



అమరావతి,ఫిబ్రవరి4 హిందూ ధర్మాలు, ఆలయాలను కాపాడాలనేది సీఎం చంద్రబాబు నాయు డు ఆలోచన అని ఏపీ మంత్రి ఆనం రామనారా యణరెడ్డి తెలిపారు. హిందువు లకు ఆరాధ్య దైవమైన శ్రీ సూర్యనా రాయణ స్వామి పండుగే రథస ప్తమి అని చెప్పారు. భూప్రపంచానికి సూర్యోదయ ంతోనే వెలుగులు నిండుతాయని అన్నారు. సీఎం చంద్రబాబు సూచనతో అరస వెల్లిలో జరిగే రథసప్తమి వేడుకలను, రాష్ట్రంలో జరిగే వేడుకలను ఈ ఏడాది రాష్ట్ర పండుగగా గుర్తించామని అన్నారు. అరసవెల్లిలో జరిగే వేడుకల్లో సీఎం చంద్రబాబు పట్టవస్త్రాలు సమర్పించాల్సి ఉందని... కానీ ఎన్నికల కోడ్ వల్ల అధికారులనే పట్టువస్త్రాలు సమర్పించాల్సిందిగా ఆదేశాలిచ్చామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గుర్తుచేశారు. నెల్లూరు మూలాపేట శివాలయంలోని సూర్యభగవానుడికు ప్రత్యేక పూజలు నిర్వహించామని అన్నారు. అనాధిగా తమ కుటుంబం రథసప్తమి పూజలు నిర్వహిస్తుందని వివరించారు. రాష్ట్రంలో పలు ఆలయాల పుననిర్మాణానికి నిధుల కేటాయింపులు జరుగుతున్నాయన్నారు. నెల్లూరు జిల్లాలో 18 ఆలయాల పున నిర్మాణాలకు రూ.38కోట్ల నిధులు విడుదలయ్యాయని ప్రకటించారు. మహాశివరాత్రి రోజున శ్రీశైలం, మహానంది, శ్రీకాళహస్తి, దాక్షారామంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామన్నారు. మూలాపేట శివాలయం అభివృద్ధికి మంత్రి నారాయణతో కలిసి ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ఏపీలో రాతికట్టడాలకు గత జగన్ ప్రభుత్వంలో రంగులు వేయడం వల్ల పవిత్రతను కోల్పోయాయని తెలిపారు. ఆ రంగులు తొలగించి, వాటిని కాపాడుతామన్నారు. చరిత్ర, పవిత్రతను భవిష్యత్తు తరాలకు అందిస్తామని చెప్పారు. అందుకు ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తాం. భక్తులు తమ ప్రభుత్వానికి అండగా ఉన్నారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

## సంపాదకీయం

# అవినీతి వ్యతిరేక పోరాటం పేరుతో వంచించిన కేజ్రీవాల్ !

అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరి..ఆయనకు తానే ఏకలవ్య శిష్యుడిగా ప్రచారం చేసుకుని.. రాజకీయాల్లోకి వచ్చిన ఓ ఐఆర్ఎస్ అధికారి అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ పుట్టుకకు దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు ఆప్ సంచలనంగా మారింది. ఆప్ టోపీలు ధరించి హమ్ ఆమ్ ఆద్మీ హూం.. అనేవారు. అవినీతిపై పోరాటాలు చేశారు. సామాజిక సమస్యలపై నృత్య రూపకాలు ప్రదర్శిస్తూ ప్రజలను ఆకట్టుకునేవారు. సామాన్య ప్రజలకోసం ఇంతగా ఆలోచించిన పార్టీ లేదని, అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యమంత్రి అయిన కొత్తలో కేజ్రీవాల్ ప్రజా సమస్యలపై కేంద్రంపై పోరాడేందుకు నిరసన ప్రదర్శనలు నిర్వహించేవారు. దేశ వ్యాప్తంగా ఒకప్పుడు మాయావతి నేతృత్వంలోని బహుజన సమాజ్ పార్టీ సృష్టించిన సంచలనమే ఆప్ కూడా సృష్టించింది. కేజ్రీవాల్‌తో చేతులు కలిపేందుకు ఎందరో మేధావులు అనేక రాష్ట్రాల్లో ముందుకు వచ్చారు. వారిలో లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ్ వంటి వారు ఉన్నారు. అలాంటి ఆప్ పూర్తిగా కనుమరుగు అయ్యే ప్రమాదం ఏర్పడింది. ఈ క్రమంలో తాజాగా ఢిల్లీ ఎన్నికల్లో గెలిస్తేనే.. కేజ్రీవాల్‌కు రాజకీయ భవితవ్యం ఉన్నట్లు. లేకుంటే ఆయనకు రాజకీయ సమాధి తప్పదు. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా..అంటే బిజెపి మాటల్లో శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను బాగా దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇప్పుడు ఢిల్లీలో మాత్రం ఆయనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడు తోంది. ఆయన మంత్రులు అంతా అవినీతిలో పట్టుబడ్డారు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా..అవినీతి లేనిదే ఇవి నిలవవు. లిక్కర్ కేసులో బిఆర్ఎస్ అధినేత కవిత దూరిందం టేనే అవినీతి ఉందని స్పష్టం అయ్యింది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలు మొదలు పెట్టారు. అందుకే పదేళ్లుగా ఢిల్లీ పీఠం పట్టుకుని గట్టిగా అతుక్కు పోయిన కేజ్రీవాల్‌కు ఈ ఎన్నికలు అంతు సులువు కాదు. ఆయన పక్కన ఉన్న ఎమ్మెల్యేలు అంతా పార్టీని వీడుతున్నారు. కేజ్రీవాల్నిజస్వరూప తెలిసిన వారు బయట పడుతున్నారు. అందుకే ఢిల్లీలో 2013 నుంచీ ముఖ్యమంత్రిగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ భవిష్యత్ ఏమిటి అన్న విషయం గతంలో ఏనాడు లేని విధంగా చర్చ జరుగుతోంది. ఎందుకంటే అవినీతి అన్న వ్యవహారం నుంచి కేజ్రీవాల్ వైదొలిగారు. బిజెపిని ఢీకొంటాడన్న భ్రమలు తొలగిపోయాయి. పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాజకయింగా బీజేపీని ఒంటరిగా ఢీకొంటున్నారు. ఆ తరవాత అంతటి తెగువుతొ అరవింద్ కేజ్రీవాల్ రాజకీయంగా బిజెపికి ఎదురొడ్డి నిలిచాలిచారు.. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఢిల్లీలో బీజేపీ మొత్తం

ఏడు లోక్‌సభ సీట్లు దక్కించుకున్నా, ఆరునెలల తర్వాత 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి పూర్తి మెజారిటీ తెచ్చిపెట్టిందటే అది కేజ్రీవాల్ పట్ల ప్రజలకున్న విశ్వాసంగా చూడాలి. తన పథకాల్లో ప్రజల్లో ఆదరణ లభించడంతో తనకు తిరుగులేదని భావించి ఒక దశలో ప్రధానమంత్రి పదవి కోసం కూడా కలలు కన్న కేజ్రీవాల్, ఆ దిశగా రాజకీయాలు నడిపారు. అదే కేజ్రీవాల్ ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అధునాతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలలు, మహిళలు బస్సెక్కితే ఉచితంగా ప్రయాణించేందుకు గులాబీ రంగు టికెట్, మొహల్లా వైద్యశాలలు.. వీటన్నిటితో ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ వైపే మొగ్గు చూపారు. ఈ క్రమంలో పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించవచ్చని కేజ్రీవాల్‌కు అర్థం అయిపోయింది. అందుకే అవినీతి వ్యతిరేక ఉద్యమకాడిని వదిలేశారు. తానే అవినీతికి కేంద్రంగా మారారు. తన పార్టీవారు, మంత్రులు పలువురు ఇందులో కూరుకుపోయారు. చివరకు లిక్కర్ కేసులో కేజ్రీవాల్ జైలుకు వెళ్లి వచ్చారు. ఈ క్రమంలో 2020లో వచ్చిన ఫలితాలు ఇప్పుడు పునరావృత మవుతాయని చెప్పలేని పరిస్థితి ఢిల్లీలో నెలకొంది. 2019లో మాదిరి 2024లో కూడా బీజేపీ మరోసారి మొత్తం ఏడు లోక్‌సభ సీట్లు సాధించింది. దీన్ని బట్టి ఢిల్లీ ప్రజలు జాతీయ స్థాయిలో నరేంద్రమోదీనే ప్రధాని కావాలని ఆకాంక్షిస్తున్నారని రెండోసారి రుజువైంది. కాని అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి కేజ్రీవాల్‌ను ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని ఖచ్చితంగా చెప్పేందుకు తగిన కారణాలు కానరావడం లేదు. ఎందుకంటే అవినీతి వ్యవహారంతో కేజ్రీవాల్ ప్రతిభ మసకబారింది. ఆమ్ ఆద్మీ పార్టీ కూడా స్వయంగా తన ప్రతిష్ఠ దిగజారిపోయేలా చేసుకుంది. ఏ అవినీతి పునాదిగా ఆయన పార్టీ అవతరించిందో ఆ అవినీతే కాలనాగులా ఆయననే చుట్టుముట్టుకుంది. తనకంటూ విలాసవంతమైన భవంతిని నిర్మించుకోవడమే కాదు, ప్రభుత్వ పథకాల్లో కూడా వాటా కొట్టేయడం గురించి విజిలెన్స్ నివేదికల్లో బయటపడింది.

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

## వెతికి పట్టుకుని మరీ దేశందాటిస్తున్న ట్రంప్- మిలిటరీ విమానంలో పలువురు భారతీయుల తరలింపు

వాషింగ్టన్,ఫిబ్రవరి4 అమెరికాలో అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారిని గెంటేసిన ట్రంప్.. తాజాగా భారత్ వంతు వచ్చేసింది. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానం బయలుదేరింది. అమెరికన్ అధికారి ఒకరు ఈ సమాచారం ఇచ్చారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు సమాచారం. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబుతున్నాయి. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలిస్తున్నారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం చేసింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా, భారతీయ అక్రమ వలసదారులను భారతదేశానికి తిప్పి పంపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో జరిగిన చర్చల



సందర్భంగా ట్రంప్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయుల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఏ దేశంలోనైనా చట్టవిరుద్ధంగా నివసించడాన్ని భారత్ వ్యతిరేకిస్తుందని అన్నారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు.

# ధూమపానం, గుట్కాలతో క్యాన్సర్

## వాటికి దూరంగా ఉండడమే మేలు

హైదరాబాద్,ఫిబ్రవరి4: ఈ మధ్య క్యాన్సర్ మరణలు పెరిగాయి. . పొగాకు, గుట్కా వంటి అలవాట్లతో పాటు, ఆహార పదార్థాల వల్ల కూడా క్యాన్సర్ వ్యాపి స్తోంది. క్యాన్సర్ ఆస్పత్రులు జనరల్ ఆస్పత్రులకన్నా కిటకిటాడుతున్నాయి. ఇది సోకిన వారు బతికి బట్టికట్టిన దాఖలాలు ఉండడం లేదు. ఏ స్టేజీలో ఉన్న మరణం తప్పడం లేదు. మంగళవారం నాడు ప్రపంచ కాన్సర్ దినోత్సవం. ఈ సందర్భంగా ..స్మోకర్స్ కు పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కలిగి ఉంటే మంచిది. ప్రధానంగా గుట్కా,ధూమపానం ప్రాణాలను హరించేస్తోంది. ఆరోగ్యవంతమైన జీవనాన్ని ఆస్వాదించాలంటే పొగాకు, గుట్కాలకు దూరంగా ఉండాలి. పొగ తాగడం వ్యసనంగా మారక ముందే ఫుల్ స్టాప్ పెట్టడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. పొగాకు, ధూమపానం అలవాట్లను మాన్పించడంలో సమాజంలో ప్రత ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. పొగాకు ఉత్పత్తులను ముందుగా అమ్మకుండా



నిషేధించాలి. వాటిని తయారు చేయకుండా ఆంక్షలు విధించాలి. యువత సైతంచెడు స్నేహం వల్లో, సాంగత్య ప్రభావం వల్లనో పొగాకు

ను అలవాటు చేసుకుంటున్నారు.అందుకే కాలేజీల కు వెళ్లే విద్యార్థులపై తల్లి దండ్రులు ఓ కన్నేసి ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరదా గా మొదలయ్యే అలవాటు వల్ల జీవితం అవాంఛనీయ ఘటనలకు దారి తీయటం వాంఛనీయం కాదు. యోగా చేయడం,ఏదైనా ఇతర పనుల పై దృష్టి పెట్టడం ద్వారా కూడా దమ్ము కొట్టాలి అన్న ఆలోచన ను క్రమ,క్రమంగా దూరం చేసుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. .అధ్భుత ఫలితాన్ని సాధించవచ్చు అని చెప్పారు. పొగాకుతో క్యాన్సర్ ఎలా వస్తుంది అనే విషయం చెప్పటానికి,తెలుసుకోవటానికి వైద్యం చదవ వసరం లేదు.

సిగరెట్, బీడీ తాగితే పొగాకు తో పెనవేసుకున్న రసాయనాలు శరీరం లోకి ప్రవేశించి కణాల డిఎన్ఏను నాశనం చేసే పనిలో పడతాయి. సిగరెట్ అలవాటు కు ముందు ,ఆ తర్వాత ఆరోగ్యం గురించి చెప్పొచ్చు. పొగతాగడం,

గుట్కా తినం అంటే మృత్యువుకు 'దగ్గర' అయ్యే అవకాశాలే అధికంగా ఉన్నాయి. సిగరెట్ ,బీడీ కాల్చినపుడు వాటి నుంచే వెలువడే రసాయనాలు ఎంతటి ఉక్కు లాంటి కందరాల్ని ఐనా తుప్పు పట్టించే పనిలో ఉంటాయి. పటిష్ట మైన ఆరోగ్యం పునాదులను దారుణంగా దెబ్బ తీస్తాయి. కణాలుఅడ్డగోలుగా పెరిగేలా కారకం అవుతాయి తద్వారా కేన్సర్ కు దారి తీస్తాయి. ఆరోగ్యం గా ఉన్న కణాల డి ఎన్ ఏ ను దెబ్బ తీస్తాయి. అంటే శరీరం ఆకృతి ఇచ్చే కణాల పై ప్రభావం చూపుతాయి.

# కీలక పత్రాలతో ఐటీ కార్యాలయానికి వెళ్లిన దిల్‌రాజ్

హైదరాబాద్,ఫిబ్రవరి4టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) చైర్మన్ దిల్ రాజు మంగళవారం ఉదయం ఐటీ కార్యాలయానికి వెళ్లారు. ఇటీవల దిల్ రాజు నివాసంలో ఐటీ తనిఖీలు జరిగిన విషయం తెలిసిందే. దాదాపు నాలుగు రోజుల పాటు ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. విచారణకు రావాలని ఐటీ అధికారులు నోటీసులు ఇవ్వడంతో వ్యక్తిగత విచారణకు హాజరయ్యారు దిల్ రాజు. డాక్యుమెంట్స్, బ్యాంకు వివరాలతో ఐటీ కార్యాలయానికి నిర్మాత విచారణకు వచ్చారు. వారం క్రితం దిల్ రాజు ఇంటితో పాటు అతని కార్యాలయం, వారి కుటుంబసభ్యుల నివాసాల్లో ఏకకాలంలో ఐటీ శాఖ సోదాలు చేశారు. పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు వివరాలు, ఐదు సంవత్సరాల పాటు చెల్లించిన ఆదాయపు పన్ను వివరాలతో విచారణకు హాజరుకావాలంటూ ఆదేశాలు ఇచ్చింది ఐటీ. ఈ నేపథ్యంలో కొన్ని పత్రాలతో పాటు ఆదాయపు చెల్లింపులపై పూర్తి స్థాయి పత్రాలతో దిల్‌రాజు విచారణకు హాజరయ్యారు. 2023 నుంచి 2025 వరకు సినీ నిర్మాణానికి సంబంధించిన పెట్టుబడులు, వచ్చిన ఆదాయాలకు సంబంధించి పూర్తి వివరాలు తీసుకురావాలంటూ ఐటీ ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఐటీకార్యాలయానికి వచ్చిన దిల్‌రాజు విచారణను ఎదుర్కొంటున్నారు. మరో రెండు గంటల్లో విచారణ ముగియనుంది. ఐటీ విచారణ ముగిసిన తర్వాత దిల్ రాజు మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చిన ఆదాయానికి, చెల్లించిన పన్నులకు భారీ వ్యత్యాసాలు ఉన్నాయనే ఆరోపణలు, అనుమానాలతో ఐటీ శాఖ అధికారులు దాడులు చేసిన



విషయం తెలిసిందే. నాలుగు రోజుల పాటు సోదాలు జరిగాయి. సంక్రాంతికి వచ్చిన సినిమాల కలెక్షన్లపైనా దృష్టి పెట్టారు ఐటీ అధికారులు. గత రెండేళ్లుగా దిల్‌రాజు బ్యానర్‌లో నిర్మించిన సినిమాలకు సంబంధించి కొంత సమాచారాన్ని ఐటీ అధికారులు రాబట్టారు. పెట్టిన పెట్టుబడికి, వచ్చిన ఆదాయానికి భారీ వ్యత్యాసాలు ఉండటం.. వచ్చిన ఆదాయానికి, చెల్లించిన పన్నులకు కూడా పెద్ద మొత్తంలో వ్యత్యాసం ఉన్నట్లు ఐటీ అధికారులు గుర్తించారు. దిల్ రాజుతో పాటు టాలీవుడ్‌కు చెందిన పలువురు సినీ నిర్మాతల ఇళ్లు, కార్యాలయాల్లోనూ ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు.

## చైనా సుంకాలపై దీటుగా స్పందించిన చైనా

### డబ్ల్యుటిఒ నిబంధనలు ఉల్లంఘించడమేనని వ్యాఖ్య

బీజింగ్,ఫిబ్రవరి4 అమెరికా విధించిన టారిఫ్‌లపై చైనా ప్రభుత్వం ధీటుగా స్పందించింది. అమెరికా నుండి దిగుమతయ్యే బొగ్గు, ఎల్ఎన్‌జి ఉత్పత్తులపై 15శాతం, ముడి చమురు, ఇతర ఉత్పత్తులపై పది శాతం సుంకాలను విధిస్తున్నట్లు చైనా ప్రభుత్వం తెలిపింది. కెనడా, మెక్సికో, చైనా దేశాల వస్తువులపై దిగుమతి సుంకాలను విధిస్తూ వాణిజ్య యుద్ధానికి ట్రంప్ తెరలేపిన సంగతి తెలిసిందే.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకపక్షంగా అధిక టారిఫ్‌లను విధించడం ప్రపంచ వాణిజ్య సంస్థ డబ్ల్యుటిఒ నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించడమేనని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ చర్య అమెరికా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోగా చైనా, అమెరికాల మధ్య నెలకొన్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలను దెబ్బతీస్తుందని తెలిపింది. చైనా దిగుమతులపై ట్రంప్ విధించిన 10శాతం సుంకాలు మంగళవారం నుండి అమల్లోకి రానున్నాయి. యాంటీ ట్రస్ట్ చట్టాలను ఉల్లంఘిస్తోందనే అనుమానంతో అమెరికా టెక్ సంస్థ గూగుల్‌పైనా దర్యాప్తు చేపట్టినట్లు చైనా స్టేట్ అడ్మినిస్ట్రేషన్ ఫర్ మార్కెట్ రెగ్యులేషన్ మంగళవారం పేర్కొంది.




# ప్రయాణికులకు గుడ్ న్యూస్..

## త్వరలో టోల్‌ట్యాక్స్ స్మార్ట్ కార్డులు




హైవేలపై ప్రయాణించే వాహనదారులకు గుడ్ న్యూస్. ఎందుకంటే మరికొన్ని రోజుల్లో స్మార్ట్ కార్డ్ పథకం రాబోతుంది. దీని ద్వారా అనేక మంది వాహనదారులకు చెల్లింపు మొత్తం తగ్గడంతోపాటు వేగవంతమైన వ్యవస్థ అమల్లోకి రానుంది.

జాతీయ రహదారులను ఉపయోగించే సాధారణ ప్రయాణికులకు గుడ్ న్యూస్ రాబోతుంది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా అన్ని టోల్ బూత్‌లలో 'మంత్లీ టోల్ ట్యాక్స్ స్మార్ట్ కార్డ్'ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టేందుకు యోచిస్తోంది. ఈ నిర్ణయంపై కేంద్ర రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ స్పీడుగా చర్యలు తీసుకుంటోంది. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల ఈ పథకాన్ని ప్రవేశపెట్టడానికి అనుకూలంగా ఉన్నట్లు వెల్లడించారు.

### స్మార్ట్ కార్డ్ ప్రయోజనాలు..

ఈ స్మార్ట్ కార్డ్ పథకం అమలులోకి వచ్చిన తర్వాత ఈ కార్డు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని టోల్ ప్లాజాల్లో చెల్లుబాటు అవుతుంది. ఈ కార్డుదారులకు టోల్ ఛార్జీలపై తగ్గింపు కల్పిస్తుందని వివిధ నివేదికలు చెబుతున్నాయి. అయితే ఈ కొత్త స్మార్ట్ కార్డు పథకం సాధారణ ప్రయాణికులకు టోల్ ఛార్జీలను తగ్గించి, వారిపై ఆర్థిక భారాన్ని భారీగా తగ్గిస్తుంది. ఇందులో ముఖ్యంగా వాణిజ్య వాహనాలు, సుదీర్ఘ ప్రయాణాలు చేసే వారికి మంచి ఉపశమనం కలగనుంది. ఈ విధానం ద్వారా సాధారణ ప్రయాణికులు, వాణిజ్య వాహనాలు, ఎక్స్‌ప్రెస్ వేలో తరచుగా ప్రయాణించే వారికి మరింత మేలు జరుగుతుంది.

### స్మార్ట్ కార్డు పరిష్కారం

ఈ స్మార్ట్ కార్డు పథకం టోల్ చెల్లింపులను సరళీకృతం చేయడానికి అద్భుతంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ప్రత్యేకంగా వాణిజ్య వాహనాలు, తరచుగా ప్రయాణించే వాహనాలు, ఎక్స్‌ప్రెస్‌వేలపై గడిపే ట్రాకింగ్ చేసిన వాహనాలు ఈ పథకంలో ప్రయోజనాలు పొందుతాయని అంచనా వేస్తున్నారు. టోల్ వ్యాప్తిలో ఉన్న సమస్యలు తగ్గించడానికి ఈ కార్డు ప్రభావవంతంగా పనిచేస్తుందని భావిస్తున్నారు.

### పథకం లక్ష్యం


ఈ స్మార్ట్ కార్డు పథకంతో ప్రయాణికులు త్వరగా, సులభంగా టోల్ చెల్లింపులు నిర్వహించుకోగలుగుతారు. ముఖ్యంగా దీని ద్వారా జాతీయ రహదారులపై ప్రయాణించే వారు ఈ పథకం వల్ల ఎక్కువ ప్రయోజనాలు పొందవచ్చు. ఆర్థిక భారం తగ్గడంతోపాటు సరళమైన చెల్లింపు వ్యవస్థలు కల్పించడమే ఈ కార్డ్ లక్ష్యం.

### ప్రస్తుత టోల్ విధానం..

ప్రస్తుతం టోల్ చెల్లింపులు అనేక రకాలు ఉండగా సాధారణ ప్రయాణికులు, వాణిజ్య వాహనాలు, ఎక్స్‌ప్రెస్ వే ప్రయాణికులకు ప్రత్యేక రుసుముల విధానం ఉంది. ఇందులో నెలవారీ పాస్ తీసుకునే ప్రయాణికులకు తగ్గింపు, తక్కువ రుసుములు చెల్లించవలసిన అవకాశం ఉంటుంది. ఈ కొత్త స్మార్ట్ కార్డ్ పథకం ప్రవేశపెడతే, ప్రతి ప్రయాణికుడు ఈ స్మార్ట్ కార్డు ఉపయోగించి టోల్ చెల్లింపులు సులభంగా చేసుకునే ఛాన్స్ ఉంటుంది.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు..

## ఈ రోజు బంగారం, వెండి ధరలు ఇవే..



బంగారం కొనాలనుకుంటున్నారా? బంగా రం ధరలు ఆల్‌టైమ్ గరిష్టానికి దగ్గరగా ఉన్నాయి. కొన్ని రోజుల క్రితం వరకు 80 వేలకు దిగువన కొనసాగిన బంగారం ఒక్కసారిగా పెరిగిపోయింది. కేంద్ర ప్రభుత్వం బంగారం దిగుమతులపై పన్నును పెంచబోతుండడమే దీనికి కారణంగా కనిపిస్తోంది. స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు.. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఇవే..బంగారం వెండి కొనాలనుకుంటున్నారా? బంగారం ధరలు ఆల్‌టైమ్ గరిష్టానికి దగ్గరగా ఉన్నాయి. కొన్ని రోజుల క్రితం వరకు 80 వేలకు దిగువన కొనసాగిన బంగారం ఒక్కసారిగా పెరిగిపోయింది. కేంద్ర ప్రభుత్వం బంగారం దిగుమతులపై పన్నును పెంచబోతుండడమే దీనికి కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (ఫిబ్రవరి 4న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 84, 040కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 77, 040కి చేరింది.

# జాక్వెస్ కల్లీస్ ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ క్రికెటర్



ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్

ప్రపంచంలోనే అత్యుత్తమ క్రికెటర్ ఎవరా? అని ప్రశ్నిస్తే ఎక్కువ మంది టీమిండియా దిగ్గజం, క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ పేరు చెబుతారు. ఇంకొందరు విరాట్ కోహ్లీ, వీవీ రిచర్డ్స్, గ్యారీ సోబర్స్, ముత్తయ్య మురళీధరన్ వంటి దిగ్గజాల పేర్లను సూచిస్తారు. కానీ, ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ మాత్రం కొత్త పేరును సూచించాడు. సౌతాఫ్రికా దిగ్గజ ఆల్‌రౌండర్ జాక్వెస్ కల్లీస్ ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ క్రికెటర్ అని పేర్కొన్నాడు. 'జాక్వెస్ కల్లిస్ ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ క్రికెటర్. మిగతా వారి గురించి నాకు తెలియదు. నా దృష్టిలో మాత్రం కల్లిస్ అత్యుత్తమ క్రికెటర్. టెస్ట్‌ల్లో 13 వేల పరుగులతో పాటు 45 సెంచరీలు, 300 వికెట్లు తీసాడు. మిగతా వారంతా తమ కెరీర్‌లో బ్యాటింగ్ లేదా బౌలింగ్‌లో మాత్రమే అత్యుత్తమ గణంకాలు నమోదు చేశారు. కానీ కల్లిస్‌లా అత్యుత్తమ ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చలేదు. కల్లిస్ ఫీల్డింగ్ కూడా అసాధారణం. స్లిప్స్‌లో అతను అసాధారణ ఫీల్డర్. కానీ అతనికి రావాల్సిన గుర్తింపు రాలేదు. ఎందుకంటే కల్లిస్ వ్యక్తిత్వం భిన్నంగా ఉంటుంది. అతను ఎక్కువగా మాట్లాడాడు. దాంతో అతన్ని మీడియా ఎక్కువగా హైలైట్ చేయలేదు.'అని రికీ పాంటింగ్ చెప్పుకొచ్చాడు. జాక్వస్ కల్లీస్ 19 ఏళ్ల తన సుదీర్ఘ కెరీర్‌లో సౌతాఫ్రికా తరఫున 166 టెస్ట్‌లు, 328 వన్డేలు ఆడాడు. టెస్ట్‌ల్లో 13289 పరుగులు చేశాడు. టెస్ట్‌ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో సచిన్(15,291), రికీ పాంటింగ్(13,378) తర్వాతి స్థానంలో నిలిచాడు. వన్డేల్లోనూ 11,579 పరుగులు నమోదు చేశాడు. 519 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 338 క్యాచ్‌లు అందుకున్నాడు.

# భారత ఆటగాళ్లు ప్రతి వ్యూహంతో దాడి చేయాలి

## భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్.



ఇటీవల ఇంగ్లాండ్ తో జరిగిన టీ20 సిరీస్ ను 4-1తో టీమిండియా గెలిచిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సిరీస్ ను విశ్లేషించిన భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్.. తనదైన శైలిలో వివరణ ఇచ్చాడు. భారత బ్యాటింగ్ ఆర్డర్లో కొన్ని తప్పులు దొర్లాయని వాటిని సరి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నాడు. ముఖ్యంగా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్, ఓపెనర్ సంజూ శాంసన్ పదే పదే విఫలం కావడంపై ఆందోళన వ్యక్తం చేశాడు. వీరిద్దరూ ఈ టోర్నీలో ఘోరంగా విఫలమయ్యారు. సంజూ కేవలం 51 పరుగులు మాత్రమే చేయగా, సూర్య కుమారు యాదవ్ 28 రన్స్ బాదాడు. ప్రత్యర్థులు వీరి వీక్నెస్ కనిపెట్టి ఔట్ చేస్తున్నారని, దీని నుంచి వీరు బయటపడాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించాడు. ఈ సిరీస్ లో శాంసన్ ను షార్ట్ బాల్ ద్వారా, సూర్యను లెగ్ స్టంప్ పై పికప్ షాట్ ద్వారా ఇంగ్లీష్ బౌలర్లు ఔట్ చేశారు. పదే పదే ఒకే తరహాలో ఔట్ అవుతూ అభిమానులకు కూడా చిరాకు తెచ్చారు. ఈ నేపథ్యంలో దీనిపై అశ్విన్ స్పందించాడు. ప్రత్యర్థులు కవ్వించే బంతులు విసురుతున్నప్పుడు, కాస్త సంయమనం పాటించాల్సిన అవసరం ఉందన్నాడు. అలాగే వాళ్లు మైండ్ గేమ్ ఆడుతున్నప్పుడు, మన బ్యాటర్లు కూడా ప్రతి వ్యూహంతో దాడి చేయాలని సూచించాడు. ఈ సిరీస్ లో ఈ ఇద్దరు బ్యాటర్లను చూసినప్పుడు తనకు రజనీ కాంత్ సినిమా గుర్తుకు వచ్చిందని సరదాగా వ్యాఖ్యానించాడు. తమిళ సినిమా తల్లు మల్లు అనే సినిమాలో హీరో వ్యవహరించిన మాదరిగానే వీళ్లు కూడా క్రికెట్ ఆడారని సరదాగా వ్యాఖ్యానించాడు. ఏదేమైనా ఇన్నాళ్లుగా పుల్ షాట్, పికప్ షాట్.. సంజూ, సూర్యల బలంగా ఉండేదని, దీనిని ఇప్పుడు బలహీనగా మార్చారని ఇంగ్లీష్ బౌలర్లని ప్రశంసించాడు. షార్ట్ బాల్ ను ఎదుర్కునేందుకు సంజూ కఠినమైన ప్రాక్టీస్ చేశాడని అశ్విన్ చెప్పుకొచ్చాడు. తనకున్న సమాచారం ప్రకారం తను ప్లాస్టిక్ బంతితో ఆడటం, స్టాన్స్ మార్చుకుని మరీ సిద్ధమయ్యాడని, అయినా ఫలితం దక్కలేదని పేర్కొన్నాడు. ఏదేమైనా వీళ్లు ఈ వైఫల్యాల బాట నుంచి బయటకు రావాల్సిన అవసరం ఉండేదని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఇద్దరి ఆటగాళ్లపై సోషల్ మీడియాలో భారత అభిమానులు జోకులు పేలుస్తున్నారు. భారత్ సిరీస్ గెలిచింది కాబట్టి సరిపోయిందని లేకపోతే వీరిద్దరి ప్లేస్ పై సందేహాలు వచ్చేవని ఫైరయ్యారు. చెత్త ఆటతీరుతో ఆరంభంలోనే వికెట్లు చేజార్చుకుంటున్నారని విమర్శించారు. ముఖ్యంగా గతేడాది కెప్టెన్ గా ఎంపికయ్యాక సూర్య.. ఒక గొప్ప ఇన్నింగ్స్ కూడా ఆడలేక పోయాడని, యువ ఆటగాళ్లు కష్టపడి కప్పులు సాధిస్తుంటే, తను కెప్టెన్ గా దాన్ని ఆస్వాదిస్తున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు ఈ ఇద్దరు ఆటగాళ్లు కేవలం టీ20లకే పరిమితమవడంతో మళ్లీ వచ్చే అంతర్జాతీయ మ్యాచ్ ఆగస్టులో జరుగనుంది. బంగ్లాదేశ్ గడ్డపై భారత్ టీ20 సిరీస్ ఆడనుంది. అప్పటికల్లా బాగా ప్రాక్టీస్ చేసి గాడిలోకి రావాలని కోరుకుంటున్నారు.

# 9000 పరుగులు పూర్తి చేసిన ఆండ్రీ రస్సెల్



ప్రస్తుతం, టెస్ట్, వన్డేల కంటే ఎక్కువ టీ20 క్రికెట్ జరుగుతోంది. చాలా మంది అభిమానులు కూడా ఈ ఫార్మాట్ చూడటానికి ఇష్టపడుతున్నారు. అందుకే ఇప్పుడు చాలా దేశాలలో ప్రైవేట్ టీ20 టోర్నమెంట్లు జరుగుతున్నాయి. టీ20 క్రికెట్‌లో ఒకదాని తర్వాత ఒకటి భారీ రికార్డులు నమోదవడానికి ఇది కూడా ఒక పెద్ద కారణం. ఇటీవల కేకేఆర్ స్టార్ ఆటగాడు ఆండ్రీ రస్సెల్ తన పేరు మీద ఒక భారీ రికార్డును నమోదు చేసుకున్నాడు. నిజానికి, టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9 వేల పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా రస్సెల్ నిలిచాడు. దుబాయ్‌లో జరుగుతున్న అంతర్జాతీయ టీ20 లీగ్‌లోని 27వ మ్యాచ్‌లో ఆడుతున్నప్పుడు అతను ఈ ఘనతను సాధించాడు. టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9 వేల పరుగులు పూర్తి చేసిన వారిలో ఆండ్రీ రస్సెల్ ముందంజలో ఉన్నాడు. ఈ మైలురాయిని సాధించడానికి ఈ తుఫాన్ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 5321 బంతులను ఎదుర్కొన్నాడు. రస్సెల్ ఇప్పటివరకు ఆడిన 538 టీ20 మ్యాచ్‌ల్లో 26 కంటే ఎక్కువ సగటుతో 9008 పరుగులు చేశాడు. ఇందులో అతను 2 సెంచరీలు, 21 అర్ధ సెంచరీలు చేశాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మన్ గ్లెన్ మాక్స్‌వెల్ రెండవ స్థానంలో ఉన్నాడు. మాక్స్వెల్ టీ20 ఫార్మాట్‌లో అత్యంత ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా పేరుగాంచాడు. అతను ప్రపంచవ్యాప్తంగా వివిధ టీ20 లీగ్‌లలో నిరంతరం ఆడుతున్నాడు. టీ20 క్రికెట్‌లో 9000 పరుగుల మైలురాయిని దాటడానికి మాక్స్‌వెల్ 5915 బంతులు తీసుకున్నాడు. మాక్స్వెల్ ఇప్పటివరకు ఆడిన 459 మ్యాచ్‌ల్లో 10 వేలకు పైగా పరుగులు సాధించాడు.

సూర్య తెలుగు దిన పత్రిక
బుధవారం 05 ఫిబ్రవరి 2025



# రెండు సినిమాల నటనతోనే యమ క్రేజీ

ప్రస్తుతం ఈ క్రేజీ హీరోయిన్ పేరు టాలీవుడ్‌లో బాగా వినిపిస్తోంది. అలాగనీ ఈ ముద్దుగుమ్మ పెద్దగా సినిమాల్లో నటించలేదు. ఇప్పటివరకు కేవలం రెండంటే రెండు సినిమాల్లో హీరోయిన్ గా యాక్ట్ చేసింది. అందులో ఒకటి యావరేజ్ కాగా మరొకటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ మూవీ. దీంతో ఈ అమ్మడికి సినిమా అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా మరో తెలుగు సినిమాలో ఈ అందాల తారకు అవకాశం దక్కించి. క సినిమాతో బ్లాక్ బస్టర్ కొట్టిన కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం కే ర్యాంప్ లో ఈ ముద్దుగుమ్మకు కథానాయికగా అవకాశం లభించింది. దీంతో ఈ బ్యూటీ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ప్రస్తుతం టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్లలో ఒకరిగా గుర్తింపు తెచ్చుకుంటోన్న ఆమె మరెవరో కాదు యుక్తి తరేజా. నాగ శౌర్య నటించిన రంగబలి మూవీతో తెలుగు సినిమాకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ మార్కో సినిమాతో పాన్ ఇండియా ఫేమస్ అయ్యింది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఇప్పుడు కిరణ్ అబ్బవరం సినిమాలోనూ కథానాయికగా అవకాశం దక్కించుకుంది. దీంతో పాటు ఓ కన్నడ సినిమాలోనూ ఈ ముద్దుగుమ్మకు హీరోయిన్ గా ఛాన్స్ దొరికింది. హరియాణాలోని ఓ మధ్య తరగతి కుటుంబంలో పుట్టింది యుక్తి తరేజా. చిన్న వయసులోనే మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. 2017లో ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్ అందాల పోటీల్లో విజేతగా నిలిచింది. డిగ్రీ ఆఖరి సంవత్సరంలో ఎమ్ టీవీ సూపర్ మోడల్ కాంటెస్ట్ లో పాల్గొనే అవకాశం దక్కించుకుంది యుక్తి. ఎలాగైనా ఈ ప్రతిష్ఠాత్మక టైటిల్ గెలవాలనుకున్న ఈ ముద్దుగుమ్మ డిగ్రీ పరీక్షలు ఎగ్గొట్టి కాంపిటీషన్ లో పాల్గొంది. విజేతగా నిలవకపోయినా నాలుగో స్థానంలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. సినిమాల్లోకి రాక ముందు పలు టీవీషోస్, రియాలిటీ షోస్, మ్యూజిక్ వీడియోల్లో నటించింది యుక్తి తరేజా. ఆ తర్వాత రంగబలి తో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. మార్కో సినిమాతో పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు తెచ్చుకుంది. ఇక సోషల్ మీడియాలోనూ ఈ ముద్దుగుమ్మకు ఓ రేంజ్ లో ఫాలోయింగ్ ఉంది.

# వరుస సినిమాలతో ప్రభాస్ బిజీ



రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైనప్ చేసి బిజీగా ఉన్నాడు. రీసెంట్ డేస్ లో వరుస హిట్స్ తో దూసుకుపోతున్నాడు. దాదాపు ఆరేళ్ళ తర్వాత సలార్ సినిమాతో సూపర్ హిట్ ఆ అందుకున్నాడు ప్రభాస్. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఈ సినిమా యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కింది. ఈ సినిమాలో మరో హీరోగా మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటించాడు. ఈ సినిమా తర్వాత ప్రభాస్ కల్కి సినిమాతో మరో హిట్ అందుకున్నాడు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన కల్కి సినిమా ఏకంగా వెయ్యికోట్లకు పైగా వసూల్ చేసింది. ఇక ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైనప్ చేశారు. ఇక ప్రభాస్ లైనప్ చేసిన సినిమాల్లో సలార్ 2, కల్కి 2, రాజా సాబ్, ఫౌజీ, స్పిరిట్ సినిమాలను లైనప్ చేశారు. ఇదిలా ఉంటే ప్రభాస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సెలబ్రెటీలందరూ ప్రభాస్ ను తెగ పొగిడేస్తుంటారు. ప్రభాస్ మంచితనం గురించి.. ప్రభాస్ పంపించే ఫుడ్ గురించి ఎప్పుడు మాట్లాడుతూ ఉంటారు. తాజాగా నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రభాస్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ ప్రభాస్ పై ప్రశంసలు కురిపించారు. అలాగే పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ.. ప్రభాస్ చాలా మంచి వ్యక్తి. అతనికి చిన్న చిన్న ఆనందాలు ఎక్కువ ఇష్టం.

# పెళ్లి పీటలెక్కనున్న పార్వతి నాయర్



హీరోయిన్ పార్వతి నాయర్ త్వరలోనే పెళ్లిపీటలెక్కనుంది. ఓ వ్యాపార వేత్తతో కలిసి ఆమె ఏడడుగులు నడవనుంది. చెన్నైకి చెందిన వ్యాపారవేత్త ఆశ్రిత్ అశోక్ తో ప్రేమలో ఉన్న ఆమె త్వరలోనే ఏడడుగులు వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. అంతేకాదు తమ నిశ్చితార్థం జరిగినట్లు సోషల్ మీడియాలో ఫొటోలను కూడా షేర్ చేసింది. దీంతో కొద్ది క్షణాల్లోనే ఈ ఫొటోలు వైరల్ గా మారాయి. కుటుంబ సభ్యులతో పాటు పలువురు సినీ మలయాళ ప్రముఖ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు పార్వతి నాయర్- అశోక్ లకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. 'మైసూర్ శాండల్' సోప్ బ్రాండ్ అంబాసిడర్‌గా పార్వతి నాయర్ పేరు మార్మోగిపోయింది. ఇప్పటి వరకు సుమారు 30కి పైగా చిత్రాల్లో నటించిందీ అందాల తార. తెలుగులో న్యాచురల్ స్టార్ నాని నటించిన జెండాపై కపిరాజు సినిమాలో పార్వతి నాయర్ పాత్రలో మెప్పించింది. గతేడాది విజయ్ నటించిన ది గోట్ చిత్రంలోనూ ఓ కీలక పాత్రలో మెరిసిందీ అందాల తార.

# ఇప్పుడు పోస్టర్‌తో బయట, త్వరలో పోస్టర్‌లో లోపట..



ఇండస్ట్రీలో చాలా మంది ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారిపోయారు. కొంతమంది స్టార్ డమ్ కోసం ప్రయత్నిస్తున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో దూసుకుపోతున్నారు. కొంతమంది కొన్ని సినిమాలతోనే కనిపించకుండా పోయారు. ఇక మరికొంతమంది వరుస సినిమాలు చేస్తున్నారు. అయితే చాలా మంది భామలు వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ అదృష్టం కలిసి రాక హిట్స్ అందుకోలేకపోతున్నారు. మరికొంతమంది మాత్రం హిట్స్ తో దూసుకుపోతున్నారు. పై ఫొటోలో కనిపిస్తున్న బ్యూటీ 4 నెలల్లో 3 హిట్లు అందుకుంది. అంతే కాదు ఆ సినిమాలు 850 కోట్ల కలెక్షన్స్ రాబట్టాయి ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇప్పుడు స్టార్ హీరోలు కూడా ఆమె డేట్స్ కోసం ఎదురుచూస్తున్నారు. ఇంతకూ ఆ బ్యూటీ ఎవరో తెలుసా.? ఆమె ఎవరో కాదు ఇప్పుడు టాలీవుడ్ లో ఎక్కడ చూసినా ఆమె పేరే వినిపిస్తుంది. ఆ భామ ఎవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్ మీనాక్షి చౌదరి. మీనాక్షి చౌదరి ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ.. బిజీగా మారింది. అక్కినేని హీరో సుశాంత్ హీరోగా నటించిన ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది మీనాక్షి చౌదరి. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. రవితేజ హీరోగా నటించిన ఖిలాడి సినిమాలో తన అందంతో ఆకట్టుకుంది. ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తుంది ఈ అమ్మడు. తమిళ్ లో రీసెంట్ గా విజయ్ గోట్ సినిమాలో నటించింది.

Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com